

మఠంపల్లి : యాతవాకిళ్లలో ఇంటింటి ప్రచారం చేస్తున్న సర్పంచ్ లక్ష్మీనరసింహరాజు

## సంక్షేమ పథకాలపై ఇంటింటా ప్రచారం

మఠంపల్లి, నవంబర్ 1 : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై మండలంలోని యాతవాకిళ్ల గ్రామంలో సర్పంచ్ కోలాహలం లక్ష్మీనరసింహరాజు బుధవారం ఇంటింటా ప్రచారం చేశారు. అలాగే బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం అందించనున్న సంక్షేమాన్ని వివరించారు. హుజూర్‌నగర్ నియోజక వర్గాన్ని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి రూ.4 వేల కోట్లతో అభివృద్ధి చేసినట్లు చెప్పారు. ప్రజలంతా మరోసారి శానంపూడి సైదిరెడ్డిని గెలిపించాలని కోరారు.

## సీతారామచంద్ర విగ్రహాల ఊరేగింపు



కీతవారిగూడెంలో దేవతా విగ్రహాలను ఊరేగిస్తున్న గ్రామస్తులు

గరిడేపల్లి, నవంబర్ 1 : మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామచంద్ర, లక్ష్మణ, ఆంజనేయ విగ్రహాలు, ధ్వజ స్తంభం, శిఖరంను బుధవారం గ్రామంలో మేళతాళాల నడుమ భక్తులు, మహిళలు కోలాటాలు, భజనలు, నృత్యాలు చేస్తూ ఘనంగా ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, అర్చకులు, మాలధారులు పాల్గొన్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**WANTED**
★ రక్షణ సెక్యూరిటీ ఫోర్స్ నల్గొండలో షాపింగ్ మాల్స్ కొరకు పని చేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్ మరియు సెక్యూరిటీ సిబ్బంది మరియు వాలెట్ పార్కింగ్ డ్రైవర్ అర్జెంటుగా కావలెను. 12 గంటల Duty. సంప్ర: 8500199996, 9866949219
NT-320232

**PLOT FOR SALE**
★ Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలలో. 9154102338.
NT-320528

**BUSINESS OFFER**
★ ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయం, పర్యావరణానికి అనుకూలం. 100% ఆర్గానిక్ విలువలతో తయారవుతున్న *బయోడిగ్రేడబుల్* కవర్లను మార్కెటింగ్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు మరియు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించండి: 9848211153, 9490786468.
NT-320324-All

**WANTED**
★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**PLOT FOR SALE**
★ DTCP & RERA అప్రూవ్డ్ భువనగిరి–నల్గొండ హైవేకు ఆనుకొని RRR & న్యూ స్టేట్ హైవేకు అతి దగ్గరలో కమర్షియల్, రెసిడెన్షియల్ ప్లాట్లు కలవు. 9010054236.
NT-320730

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |


# అన్నివర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం

- ప్రజాదరణను తట్టుకోలేకే కాంగ్రెస్ హత్యా రాజకీయాలు
- బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి



నేరేడుచర్ల : సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి

నేరేడుచర్ల, నవంబర్ 1 : రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ఆ పార్టీ పట్టణ, మండలాధ్యక్షులు కొణతం సత్యనారాయణరెడ్డి, అరిబండి సురేశ్‌బాబు అన్నారు. బుధవారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయాన్ని సాధించడం ఖాయమన్నారు. ప్రజల్లో బీఆర్ఎస్ పార్టీకి, సీఎం కేసీఆర్‌కు పెరుగుతున్న ఆదరణను చూసి జీర్ణించుకోలేని కాంగ్రెస్ పార్టీ ఇలాంటి దుశ్చర్యలకు, హత్యా రాజకీయలకు పాల్పడుతున్నదని దుయ్యబట్టారు. ఎంపీ ప్రభాకర్‌రెడ్డిపై దాడి చేసిన నిందుతుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అంతకుముందు స్థానిక తాసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, ఎంపీపీ లకుమళ్ల జ్యోతీభిక్షం, వైస్ ఎంపీపీ తాళ్లూరి లక్ష్మీనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, బీఆర్ఎస్ పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు చిత్తలూరి సైదులు, ఎల్లబోయిన లింగయ్య, కౌన్సిలర్ సాయి, పెంచికల్‌దిన్న పీఏసీఎస్ చైర్మన్ శాకమూరి శ్రీకాంత్, మత్స్య శాఖ చైర్మన్ పేరబోయిన వీరయ్య, పట్టణ ఎన్నికల ఇన్‌చార్జి మన్సూర్ అలీ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు వల్లంశెట్ల రమేశ్‌బాబు, ఇంజమ రాములు, నాయకులు వజ్రపు శేఖర్, కరిముల్లా, రాజకొండ శేఖర్, అంజయ్య, రాజేశ్, హుస్సేన్, నారాయణ, లచ్చిరెడ్డి, నాగరాజు, వెంకన్న పాల్గొన్నారు.

### రాష్ట్రంలో హింస రాజకీయాలకు చోటు లేదు..

హుజూర్‌నగర్‌రూరల్ : తెలంగాణలో హింసా రాజకీయాలకు చోటు లేదని హుజూర్‌నగర్ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి అన్నారు. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన దాడిని ఖండిస్తూ దాడికి పాల్పడిన వారిపై, దాడికి ప్రేరేపించిన వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని కోరుతూ బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో తాసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. పార్టీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ నబీ, సర్పంచులు కర్నాటి అంజిరెడ్డి, అద్దంకి సైదేశ్వర్‌రావు, గల్లా సైదులు, కీత జయమ్మ ధనమూర్తి, గుండె పంగు సౌజన్యానరేశ్ పాల్గొన్నారు.

### దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి..

మేళ్లచెర్వు : మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సూరిశెట్టి బసవయ్య డిమాండ్ చేశారు. నాయకులతో కలిసి తాసీల్దార్ జ్యోతికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బోగాల బాలవెంకట్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు కూన్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు బచ్చు శ్రీనివాస్‌రెడ్డి, సంగాని శ్రీను పాల్గొన్నారు.

### ఓటమి భయంతోనే..

నూతనకల్ : ఎన్నికల్లో ఓటమి భయంతోనే కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలకు పాల్పడుతున్నదని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మున్నమల్లయ్య అన్నారు. మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కాంగ్రెస్ గుండాలు దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడడం హేయమైన చర్య అన్నారు. సమావేశంలో ఎంపీపీ భూరెడ్డి కళావతీ సంజీవరెడ్డి, జడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు చూడి లింగారెడ్డి, బీఆర్ఎస్ మండల కార్యదర్శి బత్తుల సాయిల్, నాయకులు బద్ధం ప్రశాంత్‌రెడ్డి, బద్ధం వెంకట్‌రెడ్డి, బత్తుల విద్యాసాగర్, చురకంటి చంద్రారెడ్డి, నకిరేకంటి వెంకన్న, గాడ్డుల లింగరాజు, పన్నాల సైదిరెడ్డి, బత్తుల విజయ్, బత్తుల సురేశ్, మన్నెం రమేశ్, తాడూరి లింగయ్య, మట్టిపెల్లి గంగయ్య, వీరమల్ల యాగదరి, వీరూయాదవ్, మొగుళ్ల వెంకన్న, పులుసు లింగమల్లయ్య పాల్గొన్నారు.

### తాసీల్దార్‌కు వినతి..

గరిడేపల్లి : ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని కోరుతూ బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో తాసీల్దార్ కవితకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్, ఏఎంసీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, సర్వారం పీఏసీఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి, పార్టీ మండల మహిళాధ్యక్షురాలు గండె వినోద, అధికార ప్రతినిధి రామ్ సైదులు, రైతు బంధు సమితి అధ్యక్షుడు మాశెట్టి శ్రీహరి, ఏఎంసీ డైరెక్టర్ పెండెం వీరయ్య, సర్పంచులు ప్రసాద్, కాశయ్య, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ప్రధాని సైదులు పాల్గొన్నారు.

### చట్టపరమైన చర్యలు తీసుకోవాలి..

హుజూర్‌నగర్ : ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ హుజూర్‌నగర్ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ పట్టణాధ్యక్షుడు చిట్యాల అమర్నాథ్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్, మాజీ ఎంపీపీ నర్సింగ్ వెంకటేశ్వర్లు, ఎర్రంశెట్టి పిచ్చయ్య, పట్టణ మహిళా కమిటీ అధ్యక్షురాలు దొంతిరెడ్డి పద్మారాంరెడ్డి, యువజన కమిటీ అధ్యక్షుడు సోమగాని ప్రదీప్‌గౌడ్, కౌన్సిలర్లు కేఎల్ఎన్ రావు, దొంగరి మంగమ్మ, వీరారెడ్డి, కొమ్ము శ్రీను పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : తాసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న జడ్పీటీసీ సైదిరెడ్డి



మేళ్లచెర్వు : తాసీల్దార్ జ్యోతికి వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు



గరిడేపల్లి : తాసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



హుజూర్‌నగర్ : సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పట్టణ నాయకులు

## చీరెలు పంపిణీ

నేరేడుచర్ల, నవంబర్ 1 : నేరేడుచర్ల మున్సిపాలిటీలో పని చేస్తున్న మహిళా పారిశుధ్య కార్మికులకు, రిసోర్స్ పర్సన్లకు ప్రముఖ వ్యాపారి రావులపల్లి ప్రసాద్ అందించిన చీరెలను బుధవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. నిరంతరం ప్రజా సేవలో ఉండే 50 మంది మహిళలకు సుమారు రూ.1లక్ష వెచ్చించి చీరెలను కొనుగోలు చేసి అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో రావులపల్లి ప్రసాద్, లయన్స్ క్లబ్ సభ్యులు సీతారామ్‌రెడ్డి, రామస్వామి, సత్యనారాయణరెడ్డి, బట్టు మధు, రాంమోహన్‌రావు, కె. శ్రీనివాస్, రామన్న, శ్రీరామ్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, విశ్వనాథం, యూసుఫ్, రమేశ్, కాంతికుమార్ పాల్గొన్నారు.



నేరేడుచర్లలో చీరెలను పంపిణీ చేస్తున్న ప్రముఖ వ్యాపారి ప్రసాద్, లయన్స్ క్లబ్ సభ్యులు